బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

కందుకూరు. మార్చి 5 : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి కోరారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎల్ఆర్ఎస్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేయదలిచిన రూ, 20వేల కోట్ల వసూలును నిరసిస్తూ.. ఎల్ఆర్‌ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ. బడంగ్‌పేట్ కొత్త మున్సిపాల్ ఆఫీసు వద్ద ఉదయం నిర్వహించే ధర్నాకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అనాథ విద్యార్థులకు సరుకులు అందజేత

ఆర్కేపురం, మార్చి 5 : తుర్కయంజాల్‌కు చెందిన రఘుకుమార్, విజయలక్ష్మి దపంతుల కుమారుడు జగదీశ్వరసాయికృష్ణ, కొడలు నిఖిత పెళ్లి రోజు సందర్భంగా మంగళవారం ఎల్బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్ సమక్షంలో విద్యార్థులకు రూ.48,500 విలువగల రేషన్ వస్తువులను అందజేశారు. తన కొడుకు రఘుకుమార్ అమెరికాలో ఉంటున్నాడని పెళ్లి రోజు సందర్భంగా అనాథ విద్యార్థులకు నిత్యావసర సరుకులను అందజేశామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

విద్యార్థులకు సరుకులు అందజేస్తున్న రఘుకుమార్

ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలి

■ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, మార్చి5: ఉచితంగానే ప్రజలకు ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం) అమలు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మహేశ్వరం నియోజక వర్గం పరిధిలోని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఉదయం 10గంటలకు ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. నియోజక వర్గంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరూ పాల్గొనాలని ఆమె పిలుపు నిచ్చారు. ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేయదలచిన రూ.20వేల కోట్లను నిరసిస్తూ ప్రజల తరుపున ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గతంలో ఎల్ఆర్ఎస్ ఎందుకు ఉచితంగా చేయాలని వారు చెప్పడం జరిగిందన్నారు. ఇప్పుడు అదే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అధికారంలోకి రావడానికి అనేక తప్పుడు వాగ్దానాలు చేశారన్నారు. ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. హామీలు ఇవ్వడం కాదు.. అమలు చేసి చూపించాలన్నారు. ప్రజలు ఎవరూ కూడా ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టకూడదన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుని విజయ వంతం చేయడానికి అందరూ సహకరించాలన్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయాలి

ఆర్కేపురం, మార్చి 5 : ఎల్ఆర్ఎస్ పై కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ద్వంద వైఖరికి నిరసనగా మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితాఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నేడు ఉదయం 9:30 లకు బడంగ్‌పేట్ కొత్త మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ పిలుపునిచ్చారు. మంగళవారం ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల వద్ద ఎలాంటి రుసుములు వసూలు చేయొద్దని చెప్పి, అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.20వేల కోట్ల ధనాన్ని ప్రజల వద్ద ముక్కు పిండి వసూలు చేసేందుకు సిద్ధమైందన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించండి

డ్రైనేజీ నిర్మాణానికి రోడ్లు పరిశీలిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, అధికారులు

హయత్‌నగర్, మార్చి 5 : డివిజన్‌లోని శివారు ప్రాంత కాలనీల్లో ఏర్పాటు చేయనున్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థతో కాలనీవాసులకు ఇబ్బందులు తొలగిపోనున్నాయని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. గురువారం హయత్‌నగర్ డివిజన్‌లోని ఆనంద్‌నగర్ కాలనీ, వసంత్‌నగర్ కాలనీల్లో జలమండలి అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ రెండు కాలనీల్లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. డ్రైనేజీ పైపు లైన్ పనులను ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. మేనేజర్ రాజు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రంజిత్ కుమార్

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

ఆర్కేపురం, మార్చి 5 : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కొండూరు రంజిత్ కుమార్ అన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర మహిళ విభాగ్ ఆధ్వర్యంలో పీబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన మహిళ దినోత్సవంలో మణికొండలోని ప్రముఖ శ్రీ తేజ ఉమెన్ అండ్ చైల్డ్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వెయ్యికి పైగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొనే గైనకాలజీ, జనరల్, లాప్రోస్కోపిక్, ప్లాస్టిక్ అండ్ కాస్మోటిక్ సర్జరీ, జనరల్ ఫిజీషియన్, సర్జన్, చిన్న పిల్లల కోసం ప్రత్యేక వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటారన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న రాచకొండ కమిషనరేట్ సీపీ తరుణ్‌జోషి

పోలీసులపై నమ్మకం కలిగించాలి

మన్సూరాబాద్, మార్చి 5: రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి సీపీ తరుణ్‌జోషి మంగళవారం ఎల్బీనగర్ జోన్ పరిధిలోని నాగోల్ పోలీస్‌స్టేషన్, స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్, సీడీఈడబ్ల్యూ భరోసా కేంద్రాలను సందర్శించారు. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్, పలు విభాగాల పనితీరు, సీసీటీవీ కెమెరాల నిర్వహణ వంటి అంశాలను సీపీ తరుణ్‌జోషి సమీక్షించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలన్నారు. ప్రజలతో మమేకమై పని చేస్తూ బాధితులు ధైర్యంగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదులు చేసే విధంగా వాతావరణం ఉండాలని అధికారులకు సూచించారు. కేంద్ర ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో విడుదలయ్యే అవకాశం ఉన్నందున స్పెషల్ బ్రాంచ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. భరోసా కేంద్రాల ద్వారా మహిళల సంరక్షణకు, మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భరోసా కేంద్రాలకు వచ్చే మహిళల ఫిర్యాదులపై సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పిల్లల చేతిలో హింసను, నిరాదరణను ఎదుర్కొంటూ పోలీస్‌స్టేషన్‌కు రాలేని బాధితులు రాచకొండ వాట్సాప్ కంట్రోల్ రూమ్ 8712662111 నంబర్‌కి గాని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు. ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఏసీపీ క్రిష్ణయ్య, నాగోల్ ఎస్‌హెచ్ఓ పరశురాం పాల్గొన్నారు.

అంధ విద్యార్థులకు పరీక్షల సామగ్రి అందజేత

మలక్‌పేట బీ-బ్లాక్‌లోని సైదాబాద్ ప్రభుత్వ అంధబాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి అంధ విద్యార్థినులకు పరీక్షల సామగ్రిని మంగళవారం ఇక్షణ ఫౌండేషన్ అధ్యక్షురాలు అఖిల, సామాజిక కార్యకర్త రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ఖుషియా, ప్రైమరీ ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ మందడి వెంకట్‌రెడ్డి, జీనత్, సువర్ణ, శ్రావణి, లత తదితరులు పాల్గొన్నారు. -సైదాబాద్, మార్చి 5 :

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యాదవ సంఘం నాయకులు

కందుకూరు. మార్చి 5 : యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని యాదవ సంఘం అఖిల భారత రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని కోరారు. సేవా రంగాల్లో ముందుండాలన్నారు. మండల అధ్యక్షుడు పసుపుల పర్వతాల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కందుకూరు పోలీస్ స్టేషన్ సీఐ మక్బూల్ జానీ, ఎస్ఐ శ్రావణ్‌కుమార్, నియోజకవర్గం అధ్యక్షుడు కృష్ణయాదవ్, లక్ష్మయ్య యాదవ్, సుధాకర్ యాదవ్, మాజీ అధ్యక్షుడు బాల్‌రాజ్ యాదవ్, రాములు యాదవ్, నర్ల నర్సింహ యాదవ్, మైసయ్య యాదవ్,రామక్రిష్ణ యాదవ్, భిక్షపతి యాదవ్, వెంకటేశ్ యాదవ్, సత్యం యాదవ్, విశ్వనాథ యాదవ్, కుమార్ యాదవ్, నాగేశ్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

భాగ్యనగర్ కాలనీ అభివృద్ధికి కృషి

భాగ్యనగర్ కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సుజాత నాయక్

వనస్థలిపురం, మార్చి 5 : భాగ్యనగర్ కాలనీ ఫేజ్1 అభివృద్ధికి కృషి చేస్తామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. కాలనీ సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే రహదారి నిర్మాణ పనులను చేపడతామన్నారు. 300 మీటర్ల పొడవు సీసీ రోడ్డును నిర్మించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారన్నారు. దాని ప్రతిపాదనలు సిద్ధం చేయిస్తామని తెలిపారు. కాలనీ వాసులను నేరుగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జంగారెడ్డి, రాజు, మహేశ్, గోపాలరావు, రఘుపతిరెడ్డి, సృజన, నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

ఎల్బీనగర్, మార్చి 5: నిత్యం ఉద్యోగ ఒత్తిడితో ఉండే పోలీసులకు తరుచుగా ఆరోగ్యపరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని చైతన్యపురి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షణలో చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్య రీత్యా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడీ టూ సర్వ్ యువత కమిటీ అధ్యక్షుడు శివనేత, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శంకర్, ఎస్ఐ గోవర్ధన్, పాండు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరంలో పోలీసులకు పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఎల్బీనగర్, మార్చి 5: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వీ.ఎం. హోం వద్ద మంగళవారం తెల్లవారు జామున ఐదున్నర గంటల ప్రాంతంలో ఓ గుర్తు తెలియని వాహనం ఢీ కొని సాయమ్మ (50) అనే మహిళ తీవ్ర గాయాలకు గురయ్యింది. సమాచారం అందుకున్న వెంటనే సాయమ్మను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మరణించిందని డాక్టర్లు నిర్ధారించారు. నారాయణ పేట్ ఉట్కూరు పెద్ద జట్రాం గ్రామానికి చెందిన సాయమ్మ నగరంలోని కుమారుడు మల్లేశ్ ఇంటి వద్దకు వచ్చింది. కుమారుడు మల్లేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేద విద్యార్థులను ఆదుకోవాలి

పుస్తకాలు పంపిణీ చేస్తున్న నర్సింహ

కందుకూరు. మార్చి 5 : పేద విద్యార్థులను ఆదుకోవడానికి కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగిరిశెట్టి నర్సింహ కోరారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా రూ. 10వేల విలువ గల పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులను కల్పిస్తుందని చెప్పారు. నాయకుడు మాధవరెడ్డి. ప్రిన్సిపాల్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో ఫ్లాగ్‌మార్చ్

సైదాబాద్, మార్చి 5 : రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని సౌత్‌ఈస్ట్ జోన్ పరిధిలోని సైదాబాద్, మాదన్నపేట పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్‌ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ స్వామి మాట్లాడుతూ సౌత్‌ఈస్ట్ జోన్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాల్లో పట్టిష్టమైన బందోబస్తుతో కవాతు నిర్వహస్తున్నామని తెలిపారు.

స్టీల్ బ్రిడ్జి అలైన్‌మెంట్ మార్చే వరకు ఉద్యమిస్తాం

నిరసన దీక్షలో పాల్గొన్న బీజేపీ, బీఆర్ఎస్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

సైదాబాద్, మార్చి 5 : సైదాబాద్ పురాతన హనుమాన్ దేవాలయం పైభాగం నుంచి ఏర్పాటు చేస్తున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ, బీఆర్ఎస్, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు ఆలయ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. మంగళవారం హనుమాన్ ఆలయం చేపట్టిన నిరసన దీక్షకు వివిధ ప్రాంతాలను భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సైదాబాద్ డివిజన్ ఏపీపీ వెంకన్న నాయక్, ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పోలీసులను మోహరించి, ప్రధాన రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయ పరిరక్షణ కోసం చేపట్టిన నిరసన దీక్షకు బీజేపీ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాధవీలత, జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి, సహదేవ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొరుదు భూమేశ్వర్, సైదాబాద్, ఐఎస్ సదన్ డివిజన్ల కార్పొరేటర్లు కొత్త కాపు అరుణ, జంగం శ్వేత, మాజీ డిప్యూటీ మేయర్ సుభాశ్ చందర్జీ, వీరేంద్రబాబు మాట్లాడుతూ పాతబస్తీలో అత్యంత పురాతనమైన హనుమాన్ ఆలయమని, శివుడు, విఘ్నేశ్వరుడు, నవగ్రహాలపై స్టీల్ బ్రిడ్జి ఏర్పాటు చేయరాదన్నారు. ఆలయంపై నుంచి బ్రిడ్జి నిర్మించటం ద్వారా హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందని, బ్రిడ్జి ఆలైన్‌మెంట్‌ను మార్చేంతవరకు ఉద్యమిస్తామని వక్తలు పేర్కొన్నారు.

ఐవీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

వేడుకలను ప్రారంభిస్తున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గుప్త

మన్సూరాబాద్, మార్చి 5: అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో నాగోల్‌లోని పీబీఆర్ కన్వెన్షన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైభవంగా నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు సుమారు 6 వేల మంది మహిళలు హాజరయ్యారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పది మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మహిళలకు పరీక్షలు నిర్వహించారు. తలసీమియా వ్యాధి గ్రస్తులకు ఐవీఎఫ్ సేవాదళ్ చైర్మన బాలుగుప్త ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. పలువురు పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు పుస్తె, మట్టెలు, చీర, గాజులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్త, అడ్వజైరీ బోర్డు సెంట్రల్ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త, రమేశ్, ఉప్పల రాజేశ్వర్, బాబురావు, మౌనిక, మొగుల్లపల్లి ఉపేందర్‌గుప్త, సురేందర్‌గుప్త, గౌరిశెట్టి ప్రభాకర్, కూర నాగరాజు, ఎల్‌వీ కుమార్, మేఘమాల, ఉప్పల స్వప్న, పబ్బ చంద్రశేఖర్, కటకం శ్రీనివాసరావు, కట్ట రవికుమార్ పాల్గొన్నారు.

చంపుతామని బెదిరిస్తున్నారు..

వనస్థలిపురం, మార్చి 5 : తన తల్లిని చంపిన వ్యక్తి బంధువులు, తన కుటుంబాన్ని చంపుతామని బెదిరిస్తున్నారని, బాధితులు పోలీసులను ఆశ్రయించారు. మంగళవారం వనస్థలిపురం ఏసీపీ కార్యాలయం వద్ద విలేకరులతో వారు మాట్లాడుతూ కమ్మగూడలో గత నెల ఎరుకల లక్ష్మమ్మ(48) హత్యకు గురైన విషయం విధితమే. ఆ కేసులో నిందితుడు మాదగోని రాజు రిమాండ్‌లో ఉన్నాడు. కాగా నిందితుడి బంధువులు లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారు. కేసు వాపసు తీసుకోవాలని లేని పక్షంలో మృతురాలి కుమారిని చంపుతామని బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జోగు రాములు, కోటగిరి ఉషారాణి వారికి మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్న నిందితుడి బంధువులు అనంతుల శ్రీరాములు, అనంతుల జంగయ్య, అనంతుల కాటమయ్యలపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తమకు పోలీసులు రక్షణ కల్పించాలని మృతురాలి కుటుంబ సభ్యులు ఎరుకల సత్తయ్య, ఎరుకల కిరణ్‌కుమార్, రాజు, పావని, సరస్వతి వేడుకుంటున్నారు.

కామినేని డాక్టర్ కావ్యకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

మన్సూరాబాద్, మార్చి 5: ఎల్బీనగర్ కామినేని దవాఖానలో కన్సల్టెంట్‌గా పని చేస్తున్న డాక్టర్ దెందులూరి కావ్యకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. అతి పిన్న వయస్సు 31 సంవత్సరాల 9 నెలల్లోనే ఎంబీబీఎస్, ఎండీ, డీఎంతో పాటు కాలేయ వ్యాధులు, కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సల్లో పోస్ట్ డాక్టొరల్ ఫెలోషిప్ పూర్తి చేశారు. భారతదేశంలోనే కాలేయ విభాగంలో ఇంత తక్కువ వయస్సులో కోర్సులను పూర్తి చేసినందుకు గాను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖనలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ దెందులూరి కావ్య వివరాలు వెల్లడించారు.

విద్యార్థులకు డిక్షనరీలు అందజేత

డిక్షనరీలు అందజేస్తున్న ఆంజనేయులు

కందుకూరు. మార్చి 5 : విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు కోరారు. మంగళవారం మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ విద్యార్థులకు ఉచితంగా డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుడదని సూచించారు.10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు.విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ కోశాధికారి కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్త,కార్యదర్శి మల్లేశ్, రవి, చిందం శ్రీశైలం, భరత్, ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు ఎండీ అయూబ్ పాల్గొన్నారు.

ఓటింగ్ శాతాన్ని పెంచాలి

అవగాహన ర్యాలీలో పాల్గొన్న భవానీ శంకర్, ఆర్డీవో సూరజ్ కుమార్,

ఆర్కేపురం, మార్చి 5 : పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంపొందించడానికి అందరూ కృషి చేయాలని స్పెషల్ అధికారి భవానీ శంకర్ అన్నారు. మంగళవారం సరూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో స్వీప్-2024 పేరుతో బీఎల్ఓ, బీఎల్ఓ సూపర్ వైజర్, మెప్మా సిబ్బందికి ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా, అదే విధంగా ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్‌డీఓ సూరజ్ కుమార్, డీఆర్‌డీఓ అధికారి శ్రీలత, సరూర్‌నగర్ మండల తహసీల్దార్ వేణుగోపాల్, డీటీ ఆదిత్య, ఆర్ఐ యాదగిరి తదితరులు ఉన్నారు.

IN THE COURT OF II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-II ADDL. METROPOLITAN MAGISTRATE, RANGAREDDY DISTRICT AT L.B.NAGAR
O.S.No.1131/2022
BETWEEN
CANARA BANK, Karmanghat Branch, Hyderabad
AND
1. M/s Khushi Club, Rep. by its Proprietor Sri G.Krishnaiah S/o Sri G.Ramulu, Plot No.16, New Maithripuram Colony, Opp: ESSAR Petrol Pump, Karmanghat,Hyderabad-500 079 Ph.No.040-24099108
2. Sri G.Krishnaiah S/o Sri G.Ramulu H.No.8-1-59, Plot No.123 Near Hanuman Temple, Nirmalanagar Colony Karmanghat,Hyderabad-500 079 Cell: 9000473073 & 8328199103
Take Notice that the Plaintiff Bank have filed the said suit against you for recovery of Rs.5,33,177/- with Interest thereon from 01-09-2022. The suit is posted to 12-03-2024 for your appearance before the Hon'ble Court and if you fail to appear in person or through an Advocate on 12-03-2024 at 10.30 am before the above court, you will be set ex-parte and the suit will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- Y.M.KANTAIAH, Advocate
H.No.8-1-18/49/2, Kranthinagar, Karmanghat, Hyderabad-500 0079
Cell: 94416 97962

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : KUSHAIGUDA
F.C.O.P.No. 72 OF 2020
Between:
Nalam Srinivas Chakravarthy ...Petitioner
And
Gabbula Ramya Krishna ...Respondent
To
Gabbula Ramya Krishna
W/o. N.Srinivas Chakravarthy
Aged 32 Years, Occ: Software Engineer
R/o. H.No.1-5-163/164, Road No.11A, New Maruthi Nagar, Hyderabad. R.R.District.
Whereas the petitioner namely N.Srinivas Chakravarthy filed a petition under sec. 13(1)(ia) of Hindu Marriage Act 1955, for Dissolution of Marriage vide FC.O.P.No. 72 of 2020 on the file of Hon'ble Family Court Judge, at Kushaiguda. The above FC OP was pleased posted on **21-03-2024** for your appearance, either in person or through your Advocate at **10.30** A.M. If you failed to appear before the above said court on the time and date mentioned above, the matter will be heard and decided Exparte.
(By order of the Court)
Sd/- S. VIJAY KUMAR
P. SESHU KUMARI
ADVOCATES
Flat No.10, H.No.19-65/3/4/10. Commercial Complex, Brundawan Colony. Dr. A.S.Rao Nagar, Hyderabad-062
9246351069